## ముస్లింలకు నామ రంజాన్ శుభాకాంక్షలు



ఖమ్మం, ఏప్రిల్ 10, కెరటం న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముస్లిం సోదరులందరికీ బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పవిత్ర రంజాన్ ( ఈద్ - ఉల్ - ఫితర్ )



పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్ష మనిషిలో త్యాగం, కరుణ, సానుభూతి, ప్రేమను పెంచి, సర్వ పాపాలు తొలగిపోయేలా చేస్తుందని నమ్ముతారని అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షల ద్వారా పరిఢవిల్లిన క్రమశిక్షణ, పరోకారం, సోదరతత్వం, దైవభక్తి, ఆధ్యాత్మిక చింతన స్ఫూర్తితో ఈద్ -ఉల్ -ఫితర్ పర్వదిన వేడుకలను కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి సంతోషంగా జరుపు కోవాలన్నారు.

కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
గురువారం 11, ఏప్రిల్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# మండే ఎండలతో మట్టి కుండ

- పేదవాడి ఫ్రిజ్‌కి పెరుగుతున్న గిరాకీ
- ఆధునిక ప్రపంచంలో ఫ్రిజ్ లతో పోటీపడుతున్న మట్టి కుండలు
- మట్టి కుండలో నీరు త్రాగడం అన్ని విధాల మంచిదేనంటున్న పలువురు నిపుణులు
- మట్టి కుండల వాడకంపై ప్రజలను అవగాహన కల్పించాలని కుండలు తయారీ కుటుంబాల విజ్ఞప్తి





**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం :**

తెలుగు రాష్ట్రలలో ఇటీవల కొన్ని వారాల నుండి భానుడు తీవ్ర రూపం దాల్చడంతో ఎండలు దంచి కొడుతున్నాయి. ఎండలు బాగా పెరిగితే సాధారణంగా ప్రజలపై ఆ ఎండ ప్రభావం ఉంటుంది సాధారణ రోజుల కన్నా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న రోజులలో ఎండాకాలం రోజులలో ప్రజలు చల్లని నీరు తాగి సేద తీరుతుంటారు ఎండలు జోరుగా కాస్తున్న ప్రస్తుత పరిస్థితులలో పేదవాని ఫ్రిజ్ గా పిలువబడే మట్టికుండలకు గిరాకీ పెరుగుతోంది ప్రస్తుత కాలంలో ఫ్రిజ్ లో చల్లని నీరు తాగడం సర్వ సాధారణమైంది ఒకప్పుడు ఓ మోస్తరు ఆదాయం ఉన్న కుటుంబాల్లో ఉద్యోగస్తుల కుటుంబాలలో మాత్రమే ఫ్రిజ్ ఉండేది ప్రస్తుత కాలంలో పేద ధనిక తేడా లేకుండా ఇంచుమించుగా అన్ని కుటుంబాలలో మారుమూల గ్రామాలలో సైతం ఫ్రిజ్ లు దర్శనం ఇస్తున్నాయి ప్రతి కుటుంబంలో ఫ్రిజ్ పాత్ర , వినియోగం పెరిగినా అదే స్థాయిలో మట్టి కుండకు ప్రాధాన్యత ఏమాత్రం తీసిపోలేదు ఎండన పడి వచ్చిన అనేకమంది పెద్దలు తమకు తెలిసిన వారి ఇళ్లకు వెళ్లిన సందర్భంలో గానీ తమ బంధువులకు వద్దకు వెళ్లిన సందర్భంలో గానీ అమ్మ కుండలో నీళ్లు ఉంటే కొంచెం మిగతా 2లో..

## రంజాన్ శుభాకాంక్షలు

- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ముస్లిం సోదరులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు. మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొందిస్తాయి అన్నారు.

## మంత్రి పొంగులేటి రంజాన్ శుభాకాంక్షలు



ఖమ్మం: రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) పండుగను గురువారం జరుపుకోనున్న సందర్భంగా ఉభయ జిల్లాలతో పాటు రాష్ట్రంలోని ముస్లింలందరికీ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులు ఎంతో నిష్ఠ తో ఉపవాసాలు(రోజా) ఉండి.. ఆకలిదప్పుల విలువ తెలుసుకొని.. పవిత్రంగా జరుపుకునే

# మీ విమర్శలు సిగ్గుచేటు..

- మేం... మీలాగ రాజకీయాలు చెయ్యం...
- ఉద్యోగుల హక్కుల పరిరక్షణే మా ధ్యేయం
- గత ఉద్యోగ సంఘాల నాయకులపై టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు

**ఏలూరి ఫైర్**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మీ విమర్శలు సిగ్గు చేటు.. ఉద్యోగ సంఘా లుగా ఉండాల్సిన మీరు రాజకీయ నాయకులుగా చలామణి అయ్యారు... ఉద్యోగుల హక్కుల కోసం పోరాడాల్సిన మీరు రాజకీయ దళారులుగా మిగతా 2లో..

# మండే ఎండలతో మట్టి కుండ

(మొదటిపేజీ తరువాయి..)

ఇవ్వమ్మా అని అడగడం మనం పరిపాటిగా చూస్తుంటాం పూర్వీకుల కాలంలో మట్టి కుండలు మట్టి పాత్రలే ఉండేది ఇవే కీలక భూమిక పోషించేవి అని చెప్పడంలో అతిశయోక్తి కాదు ఆనాటి కాలంలో అంతటి ప్రాధాన్యత ఈ మట్టి కుండలకు ఉండేది కాలక్రమేన ఇతర అనేక లోహాలతో తయారైన పాత్రలు ఆధునిక ప్రపంచంలో ముందుకు రావడంతో మట్టి పాత్రలు కనుమరుగయ్యాయి కానీ మట్టి కుండ మాత్రం ఆనాటి నుండి నేటి ఆధునిక ప్రపంచంలో కూడా నీటిని ఇతర తినుబండారాలను కూరగాయలను శీతలంగా ఉంచేందుకు అనేక ఎలక్ట్రానిక్ పరికరాలు పుట్టుకొస్తున్నా మట్టికుండకు మాత్రం వన్నె తగ్గలేదు. ఎండలు తీవ్రమవుతున్న ప్రస్తుత కాలంలో ప్రజలు మట్టి కుండలను కొనుగోలు చేస్తున్నదంతో మట్టికుండలకు గిరాకీ పెరిగింది దుమ్ముగూడెం మండలంలో మండల కేంద్రం లక్ష్మీనగరంలో మారుమూల గ్రామమైన కోయ నర్సాపురంలో సుమారుగా 20 కుటుంబాలు ఈ మట్టి కుండలను ఇతర మట్టి పరికరాలను తయారు చేస్తూ జీవనం సాగిస్తున్నాయి. లి లిమట్టి కుండలు మట్టి పాత్రలు తయారీ ఇలా ! లి ఈ మట్టి కుండలు మట్టి పాత్రలు తయారు చేయడంలో ఆ వృత్తి మీద జీవించే కుటుంబాలలో ఎంతో శ్రమ దాగి ఉంది సమీప చెరువుల్లో నల్ల రేగడి మట్టిని , కొంత ఇసుక స్వభావం ఉన్న మట్టిని కూడా సేకరించి డ్రమ్ములో పోసి మట్టిని ద్రావకంలా తయారుచేసి మట్టిలో చిన్న చిన్న రాళ్ళను చెత్తను ఇతర పదార్థాలను వేరు చేసి ద్రావకంగా ఉన్న మట్టిని తిరిగి మెత్తని మట్టి ముద్దలా చేస్తారు ఇదంతా కొన్ని రోజుల ప్రక్రియగా జరుగుతుంది . ఈ ప్రక్రియ అనంతరం ముందుగా తయారు చేసుకున్న మట్టి ముద్దలో కొద్ది కొద్ది గా మట్టిని తీసుకుంటూ నీళ్లతో సరిపడా పదును పెట్టుకుంటూ గుండ్రంగా తిరిగే చ క్రం పైకి మట్టి ముద్దను చేర్చి వివిధ ఆకృతులలో ఆకర్షణీయంగా కుండలను తయారు చేస్తారు అలా తయారు చేసిన వాటిని చక్రం నుండి కిందకు దింపి ఆరబెడతారు అలా కొద్దిగా ఆరిన ఆ మట్టికుండను చిన్న తెడ్డ లాంటి చెక్క పరికరంతో కు%శీ%డను చుట్టు ఒక మోతాదులో కొడుతూ పచ్చి మట్టి కుండలు రంధ్రాలు లేకుండా నీరు జాలు వారకుండా పచ్చి కుండను నుడుపుగా చేసి అనంతరం భట్టి లో పచ్చి మట్టి కుండలను పేర్చి మంట మండేందుకు కట్టెలను గడ్డిని పేర్చి నిప్పంటిస్తారు ఈ కుండలు నలుపు , ఎరుపు రంగు మారడంలోనూ రెండు రకాల కుండలను కాల్చే పద్ధతులను పాటించి నలుపు ఎరుపు రంగుల కుండలుగా మారేలా చేస్తారు. లి ఇళ్ల వద్ద పలు వారాంతపు సంతలలో కుండల అమ్మకాలు లి కుండలు తయారుచేసిన అనంతరం కుండలు తయారు చేసే వారి వారి ఇళ్ళ ముందే కుండలను ఇతర మట్టి పాత్రలను పేర్చి



అమ్మకానికి పెడతారు కుండలు కావలసిన వ్యక్తులు వారి వద్దకు వెళ్లి నచ్చిన కుండలను మట్టి పాత్ర ను కొనుగోలు చేస్తుంటారు దీంతోపాటు మండలంలో చిన్న నల్లబల్లి సీతారాంపురం సంత లతో పాటు పక్కనే ఉన్న చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో జరిగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగే పలు సంతలకు కూడా ఈ కుండలను మట్టి పాత్రలను తీసుకెళ్లి అమ్ముతుంటారు మట్టి కుండల వాడకంపై ప్రజలలో అవగాహన కల్పించాలి

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** తోర్లపాడు గ్రామంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ హాజరై ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకొనే పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరుల కు ముందుగా శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, మండల బీసీ సెల్ అధ్యక్షు లు చిలువేరు బుచ్చి రామయ్య, తొండ ల గోపవరం గ్రామ శాఖ అధ్యక్షులు చేట్రోలు కృష్ణ,సాయి పురం గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల వెంకటరెడ్డి, తోర్లపాడు గ్రామ శాఖ అధ్యక్షులు కాసిబోయిన శ్రీనివాసరావు, షేక్ ఖన్నం సాహెబ్, షేక్ ఉద్దండు సాహెబ్, కోట డేవిడ్, మాగం ప్రసాద్, షేక్ బికార్ సాహెబ్ తదితరులు ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు ముందుగా రంజా న్ శుభాకాంక్షలు తెలియజేసినారు.

## మంత్రి పొంగులేటి రంజాన్ శుభాకాంక్షలు

(మొదటిపేజీ తరువాయి..)

ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో..పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇదని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త (స) ఆదేశానుసారం.. అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదని మంత్రి పొంగు లేటి అభివర్ణించారు. అంతటా ఈద్గాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనల నడుమ రంజాన్ పండుగను సంబరంగా జరుపుకో వాలని, ఈద్ ముబారక్ ఆత్మీయ శుభాకాంక్షలతో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# మీ విమర్శలు సిగ్గుచేటు..




(మొదటిపేజీ తరువాయి..)

అవతారం ఎత్తారు... పదేళ్ల పదవులు అనుభవించి ఉద్యోగుల హక్కులను కాలరాసి.. ఈరోజు మీరు చేస్తున్న విమర్శలు సిగ్గుచేటు... మేము మీలాగా రాజకీయాలు చేయడం లేదు.. ఉద్యోగుల హక్కుల పరిరక్షణే మా ధ్యేయంగా పనిచేస్తాం... అంటూ గత ఉద్యోగ సంఘాల నాయకుల పై తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు ఫైర్ అయ్యారు. ఖమ్మం నగరంలోని టి జి ఓ భవన్లో టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీజీఓ ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడు తూ ఎన్నికల కోడ్ అమలులో ఉంది కాబట్టి ఉద్యోగుల సమస్యలపై తీసుకున్న కార్యాచరణలో కొంత వేగం తగ్గింది. తప్ప సమస్యలపై తమ ప్రాతినిధ్యం నిరంతరం కొనసాగు తుంది అని తెలియజేశారు. ఉద్యోగుల సమస్యలపై నిన్నటిదాకా నాయకులు గా చలామణి అయిన వారు తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకుని ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేసి నేడు మాట్లాడుతుండటం సిగ్గుచేటు అని తెలిపారు. బకాయిపడిన డిఏలు 1 -7- 2022 నాటికి 6,40,000 మంది ఉద్యోగులకు రూ. 2500 కోట్లు రెండవ డి ఏ 01-01-2023 నాటికి రూ. 1800 వందల కోట్లు 1 -7 -2023 నాటికి రూ. 1100 కోట్లు మొత్తం రూ. 5400 కోట్లు ఉద్యోగులకు అందాలని నాలుగవ డిఏ పిఆర్సి లో కలుస్తుంది కాబట్టి వీటన్నింటినీ దశలవారీగా ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత సాధించుకుంటామని తెలిపారు.. ముఖ్యంగా నగదుతో సంబంధంలేని సమస్యలు చాలా ఉన్నాయి. మొదటిది 317 జీవో అందులో భార్యాభర్తలు తల ఒకచోట పనిచేస్తూ ఉన్నారు.. కనీస మానవత్వం లేకుండా 317 జీవోతో ప్రభావితం అయిన ఉద్యోగులకు కౌన్సిలింగ్ కూడా నిర్వహించకుండా ఎక్కడో సంగారెడ్డి వారిని భద్రాచలంలో... సత్తుపల్లిలో అత్యంత దూరంగా పోస్టింగ్లు ఇవ్వడం తో వారి మనోవేదన అరణ్య రోదన అయింది.. ఈ విషయమై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి సమస్యలు అన్నీ కూడా వివరించడం జరిగింది.. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఏపీ నుండి 10 సంవత్సరాల తర్వాత నాలుగో తరగతి ఉద్యోగులను తెలంగాణకు తీసుకువచ్చిన ఘనత ప్రస్తుత టీజీవో నాయకత్వానికి చెందుతుంది. కాబట్టి ఉద్యోగులను అవమానించడం అనేది గత పది సంవత్సరాలుగా చూసాము ఆ పరిస్థితులు మారడం కోసం ఉద్యోగుల ఆత్మ గౌరవం కాపాడటం కోసం ప్రస్తుత ఉద్యోగ సంఘాల నాయకత్వం పనిచేస్తుంది. అని తెలిపారు.. వైద్య ఆరోగ్య శాఖకు చెందిన 142 జీవోను పున సమీక్షించాలి అని మధ్యంతర భృతిని ఐదు శాతం నుండి 20 శాతం వరకు పెంచాలి అని... ఎన్నికల కోడ్ ముగియగానే సాధారణ బదిలీలను కౌన్సిలింగ్ పద్ధతిలో నిర్వహించాలని ...జిల్లాస్థాయి డివిజన్ స్థాయి.... మండల స్థాయి అధికారుల పట్ల అవమానకరంగా అనుచితంగా ప్రవర్తిస్తున్న కొంతమంది జిల్లా కలెక్టర్ల పైన తగు చర్యలు తీసుకోవాలి అని .. 20 24 మార్చి 31వ తేదీ లోపు పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులు రీ షెడ్యూల్ చేయాలి అని.. టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు గారు అన్నారు...ఈ కార్యక్రమంలో టిజిఓ మహిళా నాయకురాలు సుధారాణి విజయలక్ష్మి డిపి గణేష్ సతీష్ మోదుగు వెంకటేశ్వర్లు పి వీరస్వామి ఎన్.వి.కృష్ణారావు పుష్ప రాజ్ వి రమేష్ సంజీవరెడ్డి నాగేశ్వరరావు రమణ మరియు టీఎన్జీవో నాయకులు కొణిదల శ్రీనివాసరావు గుంటుపల్లి శ్రీనివాసరావు గంగవరపు బాలకృష్ణ జైపాల్ దుర్గాప్రసాద్ తాళ్లూరు శ్రీకాంత్ వెంకట్రావు రాజకుమార్ భీముడు తేజావత్ శ్రీనివాస్ విజయ్ గోపయ్య డ్రైవర్ల సంఘం నుండి ఎండి హకీమ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నుండి దిక్కు నాయక్ అస్మత్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# సినీ రంగంలో పట్టు సాధిస్తున్న సతీష్ పేటేటి

- చిన్నతనం నుండి సినీరంగంపై మక్కువ
- కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ముందడుగు
- 24 శాఖల్లో పట్టు సాధించిన వైనం
- మంచి దర్శకుడుగా గుర్తింపు లక్ష్యం



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** సినీ వినీలాకాశంలో మంచి దర్శకుడుగా గుర్తింపు సాధించడమే తన లక్ష్యమని వర్ధమాన దర్శకుడు సతీష్ పేటెటి పేర్కొన్నారు మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన నవ యువ దర్శకుడు సతీష్ చిన్నతనం నుండి సినీ రంగంపై మక్కువతో సినిమా మీద ప్రేమతో చదువుకుంటూ మధ్య మధ్యలో సినిమా ప్రయత్నాలు చేస్తూ సినిమా రంగంలోకి ప్రవేశించాలని తల్లి ఇచ్చిన పదివేల రూపాయలతో హైదరాబాద్ వెళ్లి అనేక ఇబ్బందులు పడుతూ ఎవ్వరి సహకారం లేకుండా చిన్న చిన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తూ తనకు వచ్చిన అవకాశాల తో సెట్/ప్రొడక్షన్ వర్క్ చేస్తూ దర్శకుడు అవ్వాలని దృఢ సంకల్పంతో జీ తెలుగు, ఈటీవీ సీరియల్‌లో అసిస్టెంట్, అసోసియేట్ డైరెక్టర్ గా చేసి కొన్ని సినిమాలకు అసోసియేట్, అసోసియేట్ డైరెక్టర్‌గా చేసి ఇప్పుడు దర్శకునిగా అడుగు పెట్టాడు ప్రస్తుతానికి ఒక నూతన చిత్రానికి దర్శకత్వం వహించగా అది ఇటీవల ఖమ్మం పట్టణంలో మూడవ షెడ్యూల్‌తో సినిమా పూర్తి చేసారు. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుంది. అన్ని కార్యక్రమాలను త్వరితగతన పూర్తి చేసి త్వరలోనే టైటిల్ టీజర్ చిత్ర విశేషాలను ప్రకటించబోతున్నానని ఆ సినిమా విడుదల తర్వాత మరో కొన్ని సినిమా ప్రాజెక్టు పనులు కూడా ఉన్నాయని సతీష్ తెలిపారు కుటుంబ సభ్యుల మరియు ప్రేక్షక అభిమానుల ఆదరాభిమానాలతో మంచి దర్శకుడిగా గుర్తింపు సాధించడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా సతీష్ తెలిపారు.

# జాతీయ స్థాయి ఫలితాలలో మధిర శ్రీచైతన్య విద్యార్థుల విజయ దుందుభి



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** ఐఎన్‌టీఎస్‌ఓ ఫలితాల్లో మధిర పట్టణం లోని స్థానిక శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించి విజయ దుందుభి మోగించారు. గత ఫిబ్రవరి నెలలో జరిగిన ఐ ఎన్ టి ఎస్ ఓ ఫైనల్ లెవెల్ పరీక్షలో 231 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 174 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్ సాధించి, ఆలిండియా లెవెల్ లో మొదటి, రెండవ, నాలుగవ మరియు ఐదవ బహుమతులు సాధించారు. అంతేకాకుండా 33 మంది విద్యార్థులు కన్సోలేషన్ ప్రైజులతోపాటు, 23 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించి మధిర చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి ఆకెళ్ళ భారతి ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులను బహుమతులతో పాటు, గోల్డ్ మెడల్, మరియు ప్రశంస పత్రాలను అందజేసి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. బాల్యం నుంచే సరైన పట్టుదలతో లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికోసం శ్రమించి తప్పకుండా విజయం సాధించాలన్నారు. తరగతి నాలుగు గోడల మధ్య కేవలం చదువు మాత్రమే కాకుండా బాహ్య ప్రపంచంలో జరిగే ప్రతి పోటీ పరీక్షకు శ్రీ చైతన్య విద్యార్థులను సన్నద్ధం చేయడంలో యాజమాన్యం ఎప్పుడూ కృషి చేస్తోందన్నారు. ఐ ఎన్ టి ఎస్ ఓ లో ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు 321 మంది విద్యార్థులు వారి ప్రతిభను చాటడంలో కృతకృత్యులయ్యారని తమ సంతోషాన్ని తెలియజేశారు. ఈ పరీక్షలో మొదటి బహుమతి ఎనిమిదవ తరగతి చదువుతున్న జంగాల యోగవర్ధన్ లెనోవో టాబ్ ను, రెండవ బహుమతి ఐదో తరగతి చదువుతున్న తూములూరి చరణ్ స్మార్ట్ వాచ్, నాలుగవ బహుమతి తొమ్మిదవ తరగతి చదువుతున్న అన్నెపోగు శ్రీజశిత్ బోట్ బ్యాక్ పాక్, మరియు ఐదవ బహుమతి ఏడవ తరగతి చదువుతున్న దరిశెట్టి హేమచంద్ సాయి అందుకున్నారు. అంతేకాకుండా మిగిలిన విద్యార్థులు కన్సోలేషన్ ప్రైజ్స్ తో పాటు, బంగారు పతకాలు మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు. పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో భాగంగా పాఠశాల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ మల్లెంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ గూడేల్లి శ్రీనరేష్, సీ ఇన్చార్జ్ కేటిఆర్ , ప్రైమరీ ఇంచార్జ్ శేషు కుమారి తోట, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓటు హక్కు పై అవగాహన



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండల పరిధిలోని మాహాదేవపురం, ఇల్లూరు గ్రామాలలో బుధవారం ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద ఉపాధి పనులు నిర్వహిస్తున్న వారికి మధిర తాసిల్దార్ వెంకటేశ్వర్లు ఓటు హక్కు ప్రాధాన్యత, వినియోగంపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో , దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రలోభాలకు గురిచేయడం, ఓటర్కు నగదు పంపిణీ తదితర విషయాలపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయడం ఎలాగో వివరించారు. వృద్ధులు వికలాంగులకు సంబంధించి ప్రత్యేకంగా ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే వెసులుబాటును ఎన్నికల సంఘం కల్పించిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** ఆర్కే ఫౌండేషన్ నిత్యన్నదాత శ్రీ దోసపాటి విజయ్ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలోని వృద్ధులకు మతిస్థిమితం కోల్పోయిన వారికి మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం పునాది నుంచి వెన్నుదన్నుగా ఉంటూ ఎన్నో సహాయ కార్యక్రమాల్లో తోడుగా ఉంటున్న దోసపాటి విజయ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన వారి కుటుంబ సభ్యులకు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి ఆర్కే సుదర్శన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పుల్లం ఖండం శ్రీరామ టవర్స్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి** : గత ఐదు సంవత్సరాల నుంచి మధిరలో నిత్యం రద్దీగా ఉండే మెయిన్ రోడ్లోని బాటసారులకు వేసవి తాటికి దాహం తీర్చేందుకు చలివేంద్రం, తోపాటు ప్రతిరోజు ఉదయం 12 గంటల సమయంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సీఐ కార్యాలయం పక్కన విజయ డైరీ నందు పుల్లంఖండం. సత్యనారాయణ మూర్తి కల్పన దంపతులు నిర్వహించారు. మజ్జిగ తాగి దాహం తీర్చుకున్న బాటసారిలు వీరి సేవలను అభినందించారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడికి హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యుల చేయూత...



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండలంలోని పెద్ద కిష్ణాపురం గ్రామానికి చెందిన గుగులోత్ యువరాజ్ నెల రోజుల క్రితం మండలంలోని చలివాగు చాప్ట వద్ద రోడ్డు ప్రమాదంలో గాయాలై ఇంటి దగ్గర ఉంటూ చికిత్స పొందుతున్నాడు పెద్ద కిస్టాపురం గ్రామాని చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు భూక్య హరి నాయక్ ఆధ్వర్యంలో సభ్యులు ధరావత్ భీమ్ సింగ్, షేక్ సర్వర్ పాషా, గంగావత్ అరుణ్ కుమార్ లు బుధవారం గూగులోత్ యువరాజ్ కి పదివేల రూపాయల విలువైన నిత్యవసర వస్తువులు 50 కిలోల బియ్యం, ఐదు కేజీల మంచి నూనె, మరియు రెండు దుప్పట్లు అందజేశారు, ఈ సందర్భంగా యువకుడు మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపాడు...

## శ్రీ కొండలమ్మ తల్లిని దర్శించుకున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య...



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండలంలోని పినిరెడ్డి గూడెం గ్రామ పంచాయతీలోని కాకతీయ రాజులు నిర్మించిన శ్రీ కొండలమ్మ తల్లి దేవాలయంలో ప్రతి ఉగాది సందర్భంగా శ్రీ కొండలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, జాతర నిర్వహిస్తారు ఉగాది పండుగ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శ్రీ కొండలమ్మ తల్లిని దర్శించుకున్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ ఉగాది పచ్చడిలోని తీపి చేదు మాదిరిగానే కష్టం సుఖం అనేవి జీవితంలో సహజమని,నూతన తెలుగు సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జర గాలని అంతా సుభిక్షంగా ఉండాలని శ్రీ కోండల మ్మ తల్లిని కోరుకుంటున్నానని తెలిపారు,ఈ కార్య క్రమంలో గార్ల మండల ఎంపిపి బట్టు నాగరాజు గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియా కుల రామారావు, ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు ఇందుర్తి వెంకట్ రెడ్డి, పోలంపల్లి బిక్షపతి గౌడ్, మల్లేశం, నవీన్ వీరన్న ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు జాతర సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా గార్ల ఎస్ఐ ఎన్ జీనత్ కు మార్ సిబ్బంది బాలకృష్ణ, సిరాజ్, రామ నరస య్య, బద్రు,రాము శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

# శ్రీరామనవమి ఏర్పాట్లను పరిశీలించిన డిఎల్‌పిఓ సుధీర్ బాబు


**కెరటం న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 10దుమ్ముగూడెం :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల సీతారామచంద్రస్వామి ఆలయ అనుబంధ ఆలయమైన పర్ణశాలలో ఏప్రిల్ 17వ తేదీన సీతారాముల కళ్యాణం జరగనుండగా ఆ కళ్యాణానికి సంబంధించిన పర్ణశాలలో జరుగుచున్న ఏర్పాట్లను పనులను భద్రాచలం డి ఎల్ పి ఓ శ్రీధర్ బాబు బుధవారం సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలలో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమలను త్రాగునీటి ఏర్పాట్లను స్థాన ఘట్టాల వద్ద చేస్తున్న ఏర్పాట్లను తిరిగి పరిశీలించారు ఈ సందర్భంగా సీతారాముల కల్యాణానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి ఇతర ప్రాంతా ల నుండి వేలాదిమంది భక్తులు హాజరవుతారని భక్తులు అధికంగా హాజరయ్యే దృశ్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని





ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు ప్రధానంగా భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అనేక ప్రాంతాలలో త్రాగునీటి ఏర్పాట్లు చేయాలని పారిశుద్ధ్య కార్యక్రమాన్ని సమర్థవం తంగా నిర్వహించాలని వారికోసం సరిపడా కార్మికులను ఏర్పాటు చేయాలని స్థాన ఘట్టాల వద్ద భక్తులు స్థానమాచరించే సమయంలో నది లోతు ప్రాంతాలకు వెళ్లకుండా కంచెలను గజ ఈతగాలను ఏర్పాటు చేయాలని మహిళా భక్తులు దుస్తులు మార్చుకునేందుకు గదులను ఏర్పాటు చేయాలని భక్తులకు సరిపడా మరుగుదొడ్లను సిద్ధం చేయాలని అన్నారు ఈ సందర్భంగా ఏర్పాట్లపై జరుగుతున్న పనులపై పలు సలహాలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట దుమ్ముగూడెం మండల పంచాయతీ అధికారి ఎం ముత్యాలరావు పర్ణశాల గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ధనియాకుల రామారావు



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు శు భాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా నెల రోజులుగా ముస్లిం సోదర, సోదరీమణులంతా కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగించడం చాలా గొప్పదన్నారు. భక్తిప్రవుత్తులు, ఏకాగ్రత, ఆత్మను క్రమపద్ధతిలో ఉంచుకుని క్రమశిక్షణలతో ఉపవాస దీక్షలు కొనసాగించిన ముస్లిం సోదర, సోదరిమణులు రేపు జరగబోయే ప్రార్థనలో దేశ భవిష్యత్ బాగుండాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆ అల్లాహ్ ను కోరాలన్నారు.


## విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

### పిలుపునిచ్చిన డిసిసి అధ్యక్షుడు దుర్గాప్రసాద్




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** మండు వేసవిలో చల్లని తాగే నీరును ఉచితంగా అందజేయడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన తారకరామ ఆటోనగర్ వారు అభినందనీయులని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పూవాళ్ళ దుర్గాప్రసాదరావు తెలిపారు. ఖమ్మం నగరం లోని తారకరామ ఆటోనగర్ లో చలివేంద్రాన్ని మహంకాళి మల్లికార్జున రావు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుర్గ ప్రసాద్ ప్రారంభించారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు నగరపాలక సంస్థ మాజీ కార్పొరేటర్ యర్రం బాల గంగాధర్ తిలక్ తో పాటు పలువురు ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖమ్మం జిల్లాలో ఈ వేసవి ఎండలు మండిపోతున్నాయని, బాటసారిల దాహం తీర్చేందుకు తారక రామ ఆటోనగర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమని దుర్గ ప్రసాద్ తెలిపారు. ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ఎప్పుడు ముందుండే తారకరామ ఆటో నగర్ నిర్వాహకులు అభినందనీయులని కొనియాడారు. ఆయా సంస్థలు ముఖ్యంగా స్వచ్ఛంద సేవా సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేసి బాటసారిల దాహార్తిని తీర్చాలని దుర్గాప్రసాద్ అన్నారు.

## ఉగాది పండుగ రోజున నాగుపాము రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ కోండలమ్మ తల్లి...





**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండలంలోని పిని రెడ్డిగూడెం గ్రామపంచాయతీ లోని కాకతీయ రాజులు నిర్మించి, ఇలవేల్పుగ కొలిచే శ్రీ కొండలమ్మ తల్లి దేవాలయ ంలో ప్రతి ఉగాది సందర్భంగా అమ్మవారు భక్తులకు నాగు పాముల రూపంలో దర్శనమిచ్చి కోరిన వారి కొంగు బంగారం చేసే శ్రీ కొండలమ్మ ఈ ఉగాది పండుగ సందర్భంగా అమ్మవారు భక్తులకు నాగు పాము రూపంలో దర్శనం ఇచ్చిన అపురూపమైన దృశ్యంని తన సెల్ ఫోన్ లో భక్తుల కోసం చిత్రీకరించిన గార్ల మండల కెరటం న్యూస్ రిపోర్టర్... అమ్మవారి దర్శనంతో పూలకరించిన భక్తులు గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు

## ఐదుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్ చేసిన దుమ్ముగూడెం పోలీసులు

**కెరటం న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 10 దుమ్ముగూడెం :** ఐదుగురు పేకాటరాయులను దుమ్ముగూడెం పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. దుమ్ముగూడెం మండల పరిధి కాశీనగరం గ్రామ శివార్లలో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో దుమ్ముగూడెం పోలీసులకు ఉండడంతో పోలీసులు ఆ ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు చేయగా ఐదుగురు పందెం రాయుళ్లు, 1550 వేలు నగదు, రెండు ద్విచక్ర వాహనాలు సంఘటన స్థలంలో లభించాయి ఐదుగురు పేకాట రాయుళ్లని అదుపులోకి తీసుకున్న పోలీసులు అదుపులోకి తీసుకున్న పోలీసులు నగుదుని ఇది చక్ర వాహనాలను స్వాధీనపరచుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు దొరికిన వ్యక్తులపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం

# ఏప్రిల్ 11 విజయవంతం చేయాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం సుందరయ్య భవన్ లో జరిగిన తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11న వలస పాలనకు, భూస్వామ్య పీడనకు, కంపెనీ వ్యవసాయకు వడ్డీ వ్యాపారుల దోపిడీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెల్లుబికిన రైతుల పోరాటం సంఘటిత పర్చే క్రమం లో ఉత్తర ప్రదేశ్ లక్నో వేదికగా అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావం జరిగింది అని అన్నారు, సాగు దారులకు భూములు పై హక్కు డిమాండ్ ను జాతీయ డిమాండ్ గా మార్చింది అని అన్నారు ప్రపంచ ఖ్యాతిని పోందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, బెంగాల్ తెబాగ రైతాంగ పోరాటం, కేరళ ఉన్నప్ప వాయిలార్ రైతాంగ పోరాటం, మహారాష్ట్ర వర్లి ఆదివాసీ గిరిజన రైతాంగ పోరాటాల్లో అఖిల భారత కిసాన్ సభ భాగస్వామి అన్నారు, ప్రస్తుత దేశంలో కార్పొరేట్ వ్యవసాయం కు వ్యతిరేకంగా జరుపుతున్న పోరాటం లో అఖిల భారత కిసాన్ సభ ముఖ్య భాగస్వామి అని కార్పొరేట్ వ్యతిరేక పోరాట దినోత్సవంగా కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా రైతులు నిర్వహించాలి కోరారు ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కర్ రావు, వాసిరెడ్డి ప్రసాద్, దుగ్గి కృష్ణ, చింతనిప్పు చలపతిరావు, ఊరిడి సుదర్శన్ రెడ్డి తుళ్ళూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం ప్రజలందరికీ పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు: మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం, కెరటం న్యూస్:** ముస్లిం సోదర, సోదరీమణు లందరికి మాజి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు బుధవారం ఒక ప్రకటన ద్వారా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన అన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ రాష్ట్రం ప్రతీకగా నిలిచిందన్నారు. ఈద్- ఉల్- ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు

**రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ముస్లిం సోదర సోదరీమణులందరికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకుని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు,నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ఘనంగా టెంజూ నగర అధ్యక్షులు జగదీష్ పుట్టినరోజు వేడుక



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్) యూనియన్ టెంజూ నగర అధ్యక్షులు యలమందుల జగదీష్ పుట్టిన రోజు వేడుకను బుధవారం ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. యూనియన్ లీడర్లు జగదీష్ చే కేక్ కట్ చేయించి సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులతో పాటుగా అన్ని కార్యవర్గ సభ్యులు, జిల్లా భాద్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతే కాకుండా యూనియన్ లకు అతీతంగా జగదీష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. పుట్టినరోజు వేడుక కార్యక్రమంలో టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు, కెరటం మీడియా ఇంచార్జీ వనం నాగయ్య, ఉపేందర్,వీడియో గ్రాఫర్లు నాగరాజు, ఫయాజ్,శరత్, పృధ్వి, హర్షద్, సంపత్, వినయ్, సునీల్, సుధాకర్, రవి, టెంజూ నగర కార్యదర్శి అశోక్, సాయి, సాయి కార్తీక్, సైదులు, ఉమేష్, శ్రీధర్ శర్మ, బిక్కి గోపి, జీవన్, ముత్యాల కోటేశ్వరరావు, ఫోటో గ్రాఫర్లు స్టార్ శ్రీను,వి.రవి, మహేష్, పేంటీ వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.

